समुद्री उत्पाद निर्यात विकास प्राधिकरण
(वाणिज्य एवं उद्योग मंत्रालय, भारत सरकार)
एम पी ई डी ए भवन, पनंपिल्ली एवन्यू
डाक पेटी सं. 4272, कोच्ची-682036, भारत
The Marine Products Export Development Authority
(Ministry of Commerce & Industry, Govt. of India)
MPEDA House, Panampilly Avenue
P.B. No. 4272, Kochi-682 036, India
फोन Phone : 2311979, 2311901, 2311854, 2311803, 2313415, 2314468, 2315065
फैक्स Fax : 91-484-2313361
E-mail : ho@mpeda.gov.in
Website : www.mpeda.com

ప్రెస్ రిలీజ్

**పాఠశాల విద్యార్థుల కోసం చేపల పెంపకంపై జాతీయ స్థాయి క్విజ్ పోటీ.**

తొమ్మిది కోస్తా రాష్ట్రాలు మరియు జాతీయ ఫైనల్‌లో 'మెరైన్ క్వెస్ట్ *2017*' ప్రాంతీయ పోటీల్ని నిర్వహించనున్న ఎంపీఈడీఏ.

**విజయవాడ, ఆగస్ట్ 10**: ప్రజల జీవితాల్లో చేపలు మరియు చేపల ఉత్పత్తుల ప్రాధాన్యత గురించి పిల్లల్లో చైతన్యాన్ని కలిగించే లక్ష్యంతో మెరైన్ ప్రోడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డవలప్‌మెంట్ అథారిటి (ఎంపీఈడీఏ) భారతదేశంలో కోస్తా రాష్ట్రాల్లో పాఠశాల విద్యార్థుల కోసం జాతీయ స్థాయి పోటీ 'మెరైన్ క్వెస్ట్ 2017'ని నిర్వహిస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో జరిగే పోటీలు 2017, ఆగస్ట్ 12న ఇక్కడ జరగనున్నాయి. ప్రాంతీయంగా కేరళ, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా, తమిళనాడు, ఒడిశా మరియు పశ్చిమ బెంగాల్‌లో కూడా జరుగుతాయి.

ప్రాంతీయ స్థాయిలో జరిగిన పోటీలో గెలుపొందిన జట్లు ఆగస్ట్ 24న కేరళలో కొచిలో జరిగే గ్రాండ్ ఫినాలేలో పోటీపడతారు. అన్ని విద్యా బోర్డ్స్ అనగా రాష్ట్ర/సీబీఎస్‌ఈ/ఐసీఎస్‌ఈలకు చెందిన 8-12వ తరగతి విద్యార్థులు ఈ పోటీలు పాల్గొనవచ్చు.

' ప్రాంతీయ స్థాయి పోటీల్ని మేము 9 కోస్తా రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నాం. ఇది పోటీ యొక్క నాలుగవ ఎడిషన్ మరియు జాతీయ ఆర్థిక వ్యవస్థలో సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల తోడ్పాటు గురించి పిల్లలకి చైతన్యం కలిగించటానికి ఎంపీఈడీఏ దృష్టి కేంద్రీకరించిందని,' ఎంపీఈడీఏ ఛైర్మన్ డాక్టర్ ఏ జయతిలక్ అన్నారు.

2017 మెరైన్ క్వెస్ట్ ఫైనల్స్‌లో గెలుపొందిన జట్టు రూ.25,000 నగదు పురస్కారం అందుకుంటుంది. మొదటి, రెండవ రన్నర్స్ అప్ రూ.15,000 మరియు రూ.5,000 వరుసగా అందుకుంటాయి.

This document was created using SOLID CONVERTER PDF
To remove this message, purchase the product at www.SolidDocuments.com

समुद्री उत्पाद निर्यात विकास प्राधिकरण
(वाणिज्य एवं उद्योग मंत्रालय, भारत सरकार)
एम पी ई डी ए भवन, पनंपिल्ली एवन्यू
डाक पेटी सं. 4272, कोच्चि-682036, भारत

**The Marine Products Export Development Authority**
(Ministry of Commerce & Industry, Govt. of India)
MPEDA House, Panampilly Avenue
P.B. No. 4272, Kochi-682 036, India

फोन / Phone : 2311979, 2311901, 2311854, 2311803, 2313415, 2314468, 2315065
फैक्स / Fax : 91-484-2313361
E-mail : ho@mpeda.gov.in
Website : www.mpeda.com

' క్విజ్ ప్రశ్నల్లో సుమారుగా 60 శాతం ప్రశ్నలు నేరుగా మత్స్య రంగానికి చెందినవి కాగా తక్కినవి జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించినవిగా ఉంటాయని,' ఛైర్మన్ అన్నారు.

ఎంపీఈడీఏ భోజనం, బస ఏర్పాట్లు చేస్తుంది. అర్హులైన జట్టుకి మరియు సెమీ ఫైనల్/ఫైనల్ రౌండ్స్‌కి హాజరు కావటానికి అయ్యే ప్రయాణ ఖర్చులు ( 3 టైర్ ఏసీ రైలు టిక్కెట్ వరకు) తిరిగి చెల్లిస్తుంది.

వివరాల కోసం, సంప్రదించండి, ఎం. షాజి-9447684872

This document was created using SOLID CONVERTER PDF
To remove this message, purchase the product at www.SolidDocuments.com